ప్రజాశక్తి

శనివారం 22 జులై 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కనిగిరి ప్రజల దాహార్తి తీర్చకపోతే..

2029 ఎన్నికలకు ఇక్కడికి రాను..

- కక్ష సాధింపులకు పాల్పడుతున్న వారి వివరాలు రెడ్‌బుక్‌లో రాస్తున్నా..
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

▶ 5లో

లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న జనం, ఇన్‌సెట్లో లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న కందుల నారాయణరెడ్డి

పోలీస్ గెస్ట్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సమాజానికి అండ

హోంమంత్రి తానేటి వనిత

5లో

ఆలకూరపాడులో ఎన్ఐఏ అధికారుల కలకలం

5లో

ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

ముగ్గురు వ్యక్తులు మృతి

ఒకరికి తీవ్రగాయాలు

3లో

నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

నిందితులను శిక్షించాలని విద్యార్థినుల నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

మణిపూర్‌లో గత రెండు నెలలుగా జరుగుతున్న హింస నేడు యావత్తు దేశం సిగ్గుతో తలదించుకునే పరిస్థితికి దిగజారిందని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఆర్య తెలిపారు. మణిపూర్‌లో చోటు చేసుకున్న ఘర్షణకు నిరసనగా ఎస్ఎఫ్ఐ జిల్లా గరల్స్ కన్వీనర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ మణిపూర్ ఘటనకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వాని దేనని తెలిపారు. రెండు తెగల మధ్య జరుగుతున్న హింసాకాండపై స్పందించని అసమర్థత వ్యక్తి దేశానికి ప్రధానిగా ఉండడం బాధాకరమన్నారు. కుకీ తెగకు చెందిన ఇద్దరు మహిళలను అత్యంత పాశవికంగా సమాజం తలదించుకునే విధంగా నగ్నంగా ఊరంతా ఊరేగించి అత్యాచారం చేసిన ఘటన నాలుగు నెలల తర్వాత వెలుగు చూసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పార్లమెంటులో చర్చకు పెట్టకపోవడం దారుణమన్నారు. 2002 గుజరాత్ రాష్ట్రంలో బిల్కిస్ భాను హత్య కేసులో నిందితులను స్వేచ్ఛగా వదిలేయడమే మణిపూర్ ఘటనకు ఉసిగొలిపిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, భాను,విద్యార్థినులు పాల్గొన్నారు.

28,29 తేదీల్లో

జిల్లా స్థాయి శిక్షణా తరగతులు : వ్య.కా.సం

ప్రజాశక్తి- సంతనూతలపాడు

వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తల జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఈనెల 28, 29 తేదీల్లో సంతనూతలపాడులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శిక్షణా తరగతుల నిర్వహణకు సన్నాహ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లా డుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలవల్ల వ్యవసాయ కార్మికుల జీవితాలు భారంగా మారుతున్నాయన్నారు. విద్యా, వైద్యం, సామాజిక అవసరాలు తీర్చుకునేందుకు వారి సంపాదన సరిపోని పరిస్థితి ఏర్పడిందన్నారు. దానికి తోడు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం కావడం వల్ల పేదలకు

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

సరుకులు అందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. నిత్యవసర వస్తువులన్ని చౌక ధరల దుకాణాల ద్వారా ఇవ్వకుండా కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో దళితులు, బలహీన వర్గాలు సామాజిక న్యాయాన్ని కోల్పోతు న్నారన్నారు. మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకుని ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లాస్థాయి కార్యకర్తలకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో రాష్ట్ర, జిల్లా నాయకులు తరగతులు బోధిస్తారన్నారు. ఈ తరగతులను జయప్రదానికి ప్రజలు అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఈదర సుబ్బారావు కెవిపిఎస్ నాయకుడు తేళ్ల ప్రభుదాసు, జెవివి నాయకులు కోదాటి కోటేశ్వరరావు, శింగయ్య పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన పెద్దమస్తాన్

తర్లుపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ ఎపి నూర్ బాషా సంఘం యూత్ అధ్యక్షుడు, తర్లుపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, కేతగుడిపి గ్రామ సర్పంచి దూదేకుల పెద్దమస్తాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

దర్శి : మండల పరిధిలోని కొత్తపల్లికి చెందిన మండ్లా హేమలత పుట్టినరోజు సందర్భంగా స్థానిక షిర్డి సాయిబాబా వృద్ధాశ్రయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హేమలత కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

డాక్టర్ చెన్నయ్యకు నివాళి

కనిగిరి : మదర్ సేవాసమితి వ్యవస్థాపకులు, ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ చెన్నయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని మదర్‌సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ రోడ్డులోని యోగా మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురుబ్రహ్మం పేదలకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు రసూల్, పసుపులేటి అరుణోధర్, గౌరవాధ్యక్షుడు యాసిన్, గుత్తి శ్రీధర్, డాక్టర్ మద్రి ధనుంజయుడు, ఆర్ఎంపి వైద్యులు పచ్చవ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలన

శింగరాయకొండ : ఇంటింటి ఓటరు నమోదు ప్రక్రియ నమోదును డిప్యూటీ కలెక్టర్, కొండపి నియోజకవర్గ ఎన్నికల అధికారి నారదముని శుక్రవారం తనిఖీ చేశారు. శింగరాయకొండ పంచాయతీలోని బైరేగి మాన్యంలో బిఎల్ఒలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. అందులో భాగంగా నారదముని సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారుసి హెచ్.ఉష,. బిఎల్ఒలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 532/2020

Between:

రాయుడు యుగ వీర లింగేశ్వరరావు ...వాది

మరియు

కొణికి యశోద, W/o. శ్రీరామమూర్తి
టెలీకామ్ మెకానిక్ (BSNL),
చర్చ్ సెంటర్, ఒంగోల్ (T)....ప్రతివాది

పై నెంబరు దావాలో వాది దాఖలు చేసిన దావాపై ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రతివాది తీసుకొనకుండా కాలయాపన చేయుటమూలంగా వాది అభ్యర్ధనమేరకు శ్రీ కోర్టువారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **ది. 23-08-2023 తేదీన ఉదయం 10 గంటలకు** మీరు స్వయముగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరు అయి అభ్యంతరములు ఉన్నచో తెలియబరుచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షంలో దావా తీర్మానించబడును.

అవసరాల నాగరాజు, B.Sc., B.L.
వాది తరపు అడ్వకేట్
కాకినాడ, కాకినాడ జిల్లా.

కాకినాడ.
ది.21-07-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.42 / 2022
M/s. Shri Ram Chits (P) Limited,
Ongole-I Branch ... Disputant
Vs
Chatla Anupama
& Others ... Opponents

Notice

To,
Opp-2).**Indupalli Nithya Hitha Prakash,** S/o. **Rajeswara Rao,** Hindu, Age : 47 years,Working as Deputy Superintendent of Jails, I.D.No.1158388, Dist Jail, Ongole.
Opp-3).**Turala Apparao,** S/o. **Veera Swamy,** Hindu,Age : 45 years, Working as Deputy Jailor, I.D.No.0807149, Dist Jail, Ongole.

Where as the above named disputant has instituted a claim for Recovery of Rs. 7,82,757/- (Rupees Seven lakhs eighty two thousand seven hundred and fifty seven only) against you, you are hereby Summoned to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 25-07-2023 at O/o Deputy Registrar Of Chits, Ongole, 10.30 A.M in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

ప్రకటన

కొల్లూరు మండలం,కొల్లూరు గ్రామ కాపరస్తుడైన కనగాల వీరేంద్రనాథ్ చౌదరి తండ్రి కనగాల సాంబశివరావు అను నాకు చెందిన పాస్ పోర్ట్ నంబర్ **T1150708** ది. 13-07-2023 తేదీన కొల్లూరు నుండి తెనాలికి వచ్చే క్రమం లో బైక్‌కి బ్యాగ్ తగిలించుకుని ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో బ్యాగ్‌జారిపోయినది .తెనాలి వెళ్లి చూసుకోగా బ్యాగ్ కనిపించలేదు. వచ్చిన మార్గాన్నే మరలా తిరిగి వెతకగా బ్యాగ్ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల దయ చేసి ఈ క్రింది ఫోన్ నెంబర్ కి తెలియ జేయ గలరు .9052644422.

సంప్రదించవలసిన అడ్రస్:
కనగాల వీరేంద్రనాథ్ చౌదరి
S/o K. సాంబశివరావు
కొల్లూరు మండలం,
కొల్లూరు గ్రామం,బాపట్ల జిల్లా.

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, కరవది గ్రామ కాపురస్తుడు దేవరం పాటి రాఘవులు గారి కుమారుడు, దేవరం పాటి సుబ్బారావు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది ప్రకటన ఇవ్వడమైయినది. తేదీ20.06.2023 న ఉదయం 10.00 గంటలకు నా క్లయింట్ కరవది గ్రామం నుండి ఒంగోలు పట్టణం కు ఇంటి వద్ద నుంచి బయలుదేరి కరవది రైలు గేటు వద్దకు వచ్చి చూసేసరికి నా క్లయింట్ మోటార్ సైకిల్ లో ఉన్న సంచిలోగల రిజిస్టర్ విక్రయ పత్రం పోయినవి. 908/1980 తేది 11.04.1980 నా క్లయింట్ పేరున వాకా అంజిరెడ్డి వగైరాలు వ్రాయించిన పత్రం అయిఉన్నది. అట్టి దస్తావేజు ఎవరికైనా దొరికినట్లైతే పై తెలిపిన అడ్రస్ కు తెలియపరచవలెను

ఒంగోలు
తేది : 21.07.2023 ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 472/2021

కుప్పా రంగసుబ్బయ్య .. వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 24-07-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 24-07-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 24-07-2023 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

పేపర్ ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.327/2018

ఆర్లగడ్డ చిన్నవెంకటేశ్వర్లు ...... వాది
యెదిరి
ఆర్లగడ్డ ఓబయ్య మరియు ముగ్గురు ఇతరులు ..... ప్రతివాదులు

4వ ప్రతివాది చిరునామా:
కాయల పెద్దబ్రహ్మయ్య ఆచారి తండ్రి: వెంకటాచారి
సుమారు :65సం॥లు, రిటైర్డ్ ఎస్‌బిఐ ఎంప్లాయీ,
హిందూ,
నివాసము : ప్రేమ్ విజయనగర్ కాలనీ, మల్కాజ్‌గిరి,
సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం రాగోరి నీపై మరియు ముగ్గురు ఇతరులపై దావా దాఖలు చేసినందున సదరు దావాలో నీవు 4వ ప్రతివాదివి అయిన సదరు దావాలో నీవుపై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేది:02-08-2023న యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు **భూతపాటి ఐజాక్**
తేది: 21-07-2023 **వాది తరుపు అడ్వకేట్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.8639368889

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒంగోలు

HM OP :135/2022

Between
చీర్లదిన్నే పావనీ ..... పిటిషనర్
వర్సెస్
కోల్లిమర్ల శ్రీహరి .... రెస్పాండెంట్
టు
కోల్లిమర్ల శ్రీహరి,తండ్రి శ్రీనివాసరావు,
కొత్త కొల్లిమెర్ల గ్రామం, వేటపాలెం మండలం,
ప్రకాశం జిల్లా
(ప్రస్తుతం బాపట్ల జిల్లా)

పై దావా లో ఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా దావా సమన్లు పంపిననూ అవి తిరస్కరణ అయినవి, జారి జరిగి ఉండలేదు కావున ఈ ప్రకటన ద్వారా తేదీ 28.07.2023న ఉదయం 10.30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షముగా దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ 28.07.2023 ఇట్లు
మాచిరాజు శ్రీనివాసరావు
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 745/2021
in
O.S.NO 472/2021

కుప్పా రంగసుబ్బయ్య ..పిటిషనర్/వాది
యెదరి
పరుచూరి సత్యనారాయణ ..రెస్పాండెంట్/ ప్రతివాది

To
రెస్పాండెంట్ చిరునామా
పరుచూరి సత్యనారాయణ తండ్రి వీరయ్య,
ఆకవీడు గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 24-07-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 24-07-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 24-07-2023
ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

NS LAW COLLEGE
(Affiliated to Acharya Nagarjuna University) (Approved by Bar Council of India)
MARKAPUR, Prakasam (Dt) - A.P
WANTED
Looking for teaching staff in the below subjects
1) Law 2) Political Science 3) Sociology 4) Non Teaching Staff
Interested candidates may send their resumes immediately to:
nslawcollege@gmail.com **Contact: 9705298062**

ట్యాంకర్‌ను ఢీకొన్న కారు.. ముగ్గురు వ్యక్తులు మృతి

మరో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ట్యాంకర్‌ను కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని కోనంకి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మార్టూరు సిఐ థెరిస్సా ఫిరోజ్ కథనం ప్రకారం.. మార్టూరు మండల పరిధిలోని డేగర్లమూడి, బల్లికురవ మండల పరిధిలోని కె.రాజుపాలెం గ్రామాలకు చెందిన కొండపల్లి శివశంకర్ (39), నల్లపనేని రామకష్ణ (35), ద్వారకపాడు ,కోనంకి గ్రామాలకు చెందిన వెంకట్రావు (36),అనిల్ కలిసి కారులో ఒంగోలు వెళ్లి తిరిగి వస్తున్నారు. కారు కోనంకి సమీపంలోకి వెళుతుండగా జాతీయ రహదారిపె వెళ్తున్న ట్యాంకర్ టైర్ పేలిపోయింది. ట్యాంకు అదుపుతప్పి షడన్‌గా కారు ముందు వైపుకు వచ్చింది. కారు డ్రైవర్ అదుపు చేయలేక ట్యాంకర్‌ను ఢీకొన్నాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న శివశంకర్, రామకష్ణ అక్కడికక్కడే మతి చెందారు. తీవ్రంగా గాయపడిన వెంకట్రావును హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు కొద్దీ సేపట్లో మార్టూరు చేరుకొనే లోపే రోడ్డు ప్రమాదానికి గురై ముగ్గురు వ్యక్తులు మతి చెండంతో ఆయా గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

మృతులు శివశంకర్, రామకృష్ణ

మృతి చెందిన వెంకటరావు

తీవ్రంగా గాయపడిన అనిల్

మోటా నవీన్‌పై దాడికి పాల్పడిన

నిందితులను అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

ఒంగోలులో మోటో నవీన్ అనే గిరిజన యువకుడి పై దాడి, మూత్ర విసర్జన చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ రేపల్లెలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్‌సి,ఎస్‌టి ప్రజా సంఘాలు, న్యాయవాదులు నిరసన తెలిపారు. అనంతరం మానవ హారం ఏర్పాటు చేశారు. మణిపూర్‌లో ముగ్గురు గిరిజన యువతులను నగ్నంగా ఊరేగించి రేప్, హత్య చేసిన దుండగులను బహిరంగంగా ఉరితీయాలన్నారు. ఈ సందర్భంగా జైభీమ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ గిరిజన వర్గాల పైన రాష్ట్రాలలోనూ దేశవ్యాప్తంగా దాడులు అత్యాచారాలు హత్యాకాండలు జరుగుతుంటే పాలక ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మానవ హక్కులు, రాజ్యాంగ హక్కుల కోసం ఏర్పాటు చేసిన ఎస్‌టి కమిషన్లు ఇలాంటి ఘటనపై సుమోటోగా కేసులు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటీలు క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై మానవతవాదంతో విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యల స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఊసరపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జ పద్మావతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు బసవ కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు కట్టా రవికుమార్, యానాది మహానాడు రాష్ట్ర కన్వీనర్ కూరేటి మాణిక్యరావు, మాజీ ఎజిపి దారం సాంబశివరావు, మానవ హక్కుల సంఘం ప్రతినిధి నన్నెపాముల చంద్రశేఖర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు పోలిమెట్ల నాగేశ్వరరావు , జై భీమ్ భారత్ పార్టీ రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబూరావు, సిపిఎం నాయకుడు కనపర్తి రమేష్ , బిఎస్‌పి నాయకులు జడ రవీంద్రబాబు న్యాయవాదులు గుంటూరు విజయ కుమారి, చందోలు నాగలక్ష్మి కుమారి, మెండు వెంకట సుబ్బారావు, మునిపల్లె సుబ్బయ్య, కర్ర ప్రతాప్, నల్లూరి వెంకటేష్ బేతపూడి కోటేశ్వరరావు జీవన్ కుమార్, గిరిజన ఐక్యవేదిక నాయకులు బొడ్డు సుబ్బారావు, దేవరకొండ నాగేంద్రం, ఎంఆర్‌పిఎస్ నాయకుడు నన్నెపాముల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు, న్యాయవాదులు

సమస్యలు పరిష్కరించాలని..

గ్రామ రెవెన్యూ సహాయకుల ధర్నా

ప్రజాశక్తి - మద్దిపాడు

విఆర్‌ఎల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ రామ విఆర్‌ఎల నుంచి రికవరీ చేసిన టిఎ,డిఎలను వాపస్ చేయాలన్నారు. డిఎ తో కూడిన వేతనం ఇవ్వాలన్నారు. నామినీ విఆర్‌ఎలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షుడు పూర్ణ గంటి యాకోబు మాట్లాడుతూ విఆర్‌ఎలకు పేస్కేల్ ఇవ్వాలన్నారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కావూరి రాఘ వులు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కార్యదర్శి యాదవరాజు, కావూరి కోటయ్య, సావిత్రి, పూనూరు నరసయ్య, చెన్నకేశవులు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు

టైగర్ నాగేశ్వరరావు

చిత్రాన్ని నిలుపుదల చేయాలి : సిపిఎం

పజాశక్తి-బాపట్ల రూరల్

టైగర్ నాగేశ్వరరావు చిత్రాన్ని నిలిపి వేయాలని సిపిఎం బృదం డిమాండ్ చేసింది. బాపట్ల మండలం సూవర్టుపురం గ్రామానికి చెందిన టైగర్ నాగేశ్వరరావు పేరుతో తీస్తున్న సినిమాను గ్రామస్తులు వ్యతి రేస్తున్నారు. అందులో భాగంగా సిపిఎం బృందం ఆ గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మాట్లాడుతూ సూవర్టుపురం గ్రామ ప్రజలను నేరస్తులుగా చూపిస్తూ చిత్రీకరించిన టైగర్ నాగేశ్వరరావు సినిమా విడుదలను నిలిపి వేయాలన్నారు. హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేసిన చుక్క పాల్ రాజు, గ్రామ పెద్దలను కలిసి చట్టపరంగా వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి. కృష్ణమోహన్, నూతలపాటి కోటేశ్వరరావు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

బాలికపై లైంగిక వేధింపులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఓ బాలికపై ట్రాక్టర్ డ్రైవర్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థిని రోజులాగే పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చింది. తల్లిదండ్రులు షాపు వద్దకు వెళ్లి సరుకులు తెమ్మని చెప్పారు. దీంతో బాలిక షాపు వద్దకు వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ చింటూ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం గురించి బాలిక తమ తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ టి.శ్రీరామ్ బాలిక,వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు. వైసిపి నాయకులు కేసు నమోదు చేయకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-బాపట్ల

ద్విచక్ర వాహనాన్ని ఇసుక టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బాపట్ల పట్టనంలోని జమ్ము లపాలెం ఫ్లైఓవర్ పై శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామానికి చెందిన మద్దరపు నారాయణ, ఆయన భార్యతో కలిసి బాపట్ల చీలు రోడ్డులో ఉన్న తన తల్లి వద్దకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నాడు. జమ్ము లపాలెం ఫ్లై ఓవర్ వద్దకు వెళ్లే సరికి వెనుక వైపు నుంచి వస్తున్న ఇసుక టిప్పర్ బైకును ఢీ కొట్టింది. అనంతరం నారాయణపై కాళ్లపై నుంచి లారీ చక్రం వెళ్లింది. దీంతో ఆయన రెండు కాళ్లలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడి గుంటూరు వైద్యశాలకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 40 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా మద్యం అక్రమంగా విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహిళకు గాయాలు

టంగుటూరు : బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్న ఘటనలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని వల్లూరు వద్ద జాతీయ రహదారిపై శుక్రవరాం చోటు చేసుకుంది. మేదరమెట్ల మండలం ఎర్రపాలెంకు చెందిన లక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులు వల్లూరమ్మ దేవస్థానానికి వచ్చి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అదే సమయంలో అటుగా వెళ్తున్న పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య తన కారును ఆపి క్షతగాత్రురాలిని ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాదాసి వెంకయ్యకు పలువురు కతజ్ఞతలు తెలిపారు.

గ్రానైట్ యజమానులతో సమావేశం

బల్లికురవ రూరల్ : గ్రానైట్‌ను అక్రమంగా రవాణా చేయకుండా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని చెల్లించి అనుమతులు తీసుకోవాలని బాపట్ల జిల్లా మైనింగ్ ఏడీ రాజేష్ కుమార్ తెలిపారు. గ్రానైట్ గనుల యజమానులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ మైనింగ్ నిబంధనలు పాటిస్తూ నైపుణ్యం కలిగిన సిబ్బందితో క్వారీలలో పనులు చేయించుకోవాలన్నారు. క్వారీలలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.గ్రానైట్ అక్రమ రవాణా జరగకుండా పర్మిట్లను తీసుకునే సమయంలో వెలికి తీసిన ముడి రాళ్లను గుర్తించి కొలతలు ఆధారంగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మైనింగ్ ఆర్ఐ రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి : మంత్రి

నేతన్న నేస్తం చెక్కులు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు తుచ తప్పకుండా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి నేతన్న నేస్తం పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఐలవరం గ్రామంలో లైవ్ షో ద్వారా ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మగ్గంపై నేత నేసే ప్రతి కార్మికునికి ఏడాదికి రూ.24 వేలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకి సిఎం బటన్ నొక్కి జమ చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఐదవ విడతగా రూ.20,89,20000 నేడు లబ్ధిదారుల ఖాతాల్లో చేసినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత రెండవ అతిపెద్ద రంగం చేనేత రంగమని తెలిపారు. దాన్ని అభివద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా కషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, రేపల్లె ఆర్‌డిఒ జగన్నాథం పార్థసారధి, ఎంపిపి డివి.లలిత కుమారి, జడ్‌పిటిసి టి.ఉదయ్ భాస్కరి, సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు,నాయకులు హేమసుందరరావు, శరత్, తులసి రంగారావు, బాలాజీ, పిచ్చయ్య శాస్త్రి, మల్లేశ్వరరావు, కర్రా కిషోర్ పాల్గొన్నారు. **మార్టూరు రూరల్** : మగ్గానికి మహర్దశ తీసుకొచ్చి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోని నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ నేతన్న నేస్తం అమలు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కష్ణమోహన్ తెలిపారు. వలపర్లలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం లబ్ధిదారులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మతో కలిసి ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతన్నల అభివద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నేతన్నల సంక్షేమం కోసం కేవలం రూ. 442 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేతన్నల సంక్షేమం కోసం నాలుగున్నర ఏళ్లుగా రూ.3,706 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 286 మంది చేనేత లబ్ధిదారులకు రూ.6,86,4000 చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు తహశీల్దారు సురేష్ బాబు,ఎంపిడిఒ తోట కష్ణ కుమారి, డెయిరీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, వైసిపి మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి, గ్రామ సర్పంచి తాళ్లూరి బ్రహ్మయ్య,తాటి వెంకటరావు, వలపర్ల వైసిపి నాయకుడు షేక్ జాఫర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న మంత్రి నాగార్జున

చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి

పాదయాత్ర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి- అద్దంకి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల చివరిలో అద్దంకి నియోజక వర్గంలో జరగ నుంది. అందులో భాగంగా యువగళం పాద యాత్ర ఏర్పాట్లపై అద్దంకి పట్టణంలోని నాగులపాడు రోడ్డులోనున్న కామేపల్లి కళ్యాణ మండపంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి మహిళలు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు , నాయకులు నాగినేని రామకష్ణ, ఫణీంద్రబాబు, కోనేటి అనిల్, దామా సురేంద్ర, మానం మురళీమోహన్ దాస్, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు,టిడిపి కౌన్సిలర్లు రమేషు, కరి పరమేష్, కిరణ్ కుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నారా లోకేష్‌ను కలిసిన రాజేష్

పార్టీకి రూ.5లక్షల విరాళం అందజేత

ప్రజాశక్తి - చీరాల

విరాళం అందజేస్తున్న రాజేష్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను చీరాల నియోజక వర్గం టిడిపి యువ చేనేత చాత్రాసి రాజేష్ శుక్రవారం కనిగిరిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన లోకేష్‌తో కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపికి అధికారం కల్పించేందుకు ప్రజల ందరూ ఎదురు చూస్తున్నారని తెలిపారు. టిడిపి అభివద్ధికి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు అహర్నిశలు కషి చేస్తూ పార్టీ బలోపేతానికి నాయ కులు కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలలో భాగ స్వామ్యం అవుతానని తాను లోకేష్ దష్టికి తీసుకువెళ్లినట్టు తెలిసింది. అనంతరం రాజేష్ టిడిపి కార్యక్రమాలకు రూ.5 లక్షల విరాళాన్ని చెక్కును నారా లోకేష్‌కు అందజేశారు

క్రమశిక్షణకు మారుపేరు పోలీసుశాఖ

బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

సిబ్బంది నుంచి గౌవర వందన స్వీకరిస్తున్న ఎస్‌పి

క్రమశిక్షణకు మారుపేరు పోలీస్ శాఖ అనిఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ శాఖలో ఎఆర్ విభాగం వెన్నెముక లాంటిదని పేర్కొన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఎఆర్ సిబ్బంది శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కవాతును వీక్షించారు. అనంరం ఎఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ క్రమశిక్షణ అనేది పోలీస్ శాఖకు పునాది రాయి లాంటిదన్నారు. పోలీస్ సిబ్బంది క్రమ శిక్షణతో మెలుగుతూపై అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తారన్నారు. అర్ఐ మన్మధరావు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి ఎఆర్ సిబ్బందితో నిర్వహించిన కవాతు ఆద్యంతం అద్భుతంగా ఉందన్నారు. ఆగస్టు 15న నిర్వహించే కవాతును విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు చేయాలన్నారు. ప్రజల భద్రత కోసం పాటుపడుతున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా ఏర్పడినప్పటి నుండి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి అవసరాలని ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అల్పాహార క్యాంటీన్ భవన నిర్మాణం పూర్తికావస్తుందని, వెల్ఫేర్ క్యాంటీన్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది సమస్యలను గ్రీవెన్స్ ద్వారా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, మాయోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలకు ప్రీమియం చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పి.మహేష్ , ఎఆర్‌డి ఎస్‌పి ప్రేమ్ కుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్,అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మధరావు, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చీరాల

దళిత సిఎం సాధనకై దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న విజయవాడలో తలపెట్టిన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని కోరారు. చీరాల పట్టణం పేరాలలో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు గడచినప్పటికీ నేటికీ దళితులు కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోయారన్నారు. రానున్న ఎన్నికలలో దళితుడు రాష్ట్రానికి సిఎం కావాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిలాని, పకర్దీన్, సాగర్, యాసిన్‌పాల్గొన్నారు.

హాసినిని అభినందిస్తున్న ఎంఇఒ , ఉపాధ్యాయులు

విద్యార్థినికి అభినందనలు

అద్దంకి : మండల పరిధిలోని ధర్మవరం ఉన్నత పాఠశాలలో 2023లో పదోతరగతి చదివిన చాగంటి హాసిని 569 మార్కులు సాధించింది. ట్రిపుల్ ఐటిలో సీటు సాధించింది. అందులో భాగంగా హాసినికి శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఓ లక్ష్యంతో చదివితే ఉత్తమ ఫలితం సాధించ వచ్చునని తెలిపారు. ఎంఇఒ మాట్లాడుతూ రాబోయే కాలంలో పోటీని తట్టుకునేలా చద వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కపర్ది, నారాయణరావు, సుబ్బారావు, బాషా, పార్థ సారథి, లక్ష్మీకుమారి, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి చంద్రబాబుతో చర్చ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చంద్రబాబుతో సుందరావు

వేమూరు నియోజక వర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధా నాలు , నిలిచిన అభివృద్ధి తదిర అంశాలపై మాజీ ముఖ్య మంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో తాను సమీక్షించినట్లు ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరావు తెలిపారు. ఈ సంద్ర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు ఏ సమయంలోనైనా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండా లని చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ఆయన తెలిపారు. వేమూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలపై సమీక్షించినట్లు తెలిపారు.

'జగనన్న సురక్ష' లో చీరాల మండలం ప్రథమం

చీరాల : జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలోనే చీరాల మండలం ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రభాకర్‌రావు తెలిపారు. కావూరివారిపాలెం గ్రామ సచివాలయం 6, 671 సర్వీసులతో మొదటి స్థానంలో ఉందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో చీరాల మండలం రూరల్ పరిధిలో 35,475 సర్వీసులు. అర్బన్ పరిధిలో 16,731 కలిపి మొత్తం 52, 206 సేవలు ప్రజలకు అందించినట్లు తెలిపారు.

పోలీసు కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్, గెస్ట్ హౌస్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి తానేటి వనిత

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సమాజానికి అండ

హోంమంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఫ్రెండ్లీ పోలీసింగ్, సేవా దక్పథంతో సమాజానికి పోలీసులు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర హెూమ్ మంత్రి తానేటి వనిత తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎంపి ల్యాడ్స్ రూ.2 కోట్లతో ఒంగోలు జిల్లా పోలీసు కార్యాలయంలో అధునాతన సదుపాయాలతో నిర్మించిన పోలీసు కల్చరల్ యాక్టివిటీస్ బిల్డింగ్, గెస్ట్ హౌస్‌ను శుక్రవారం. హెూం మంత్రి ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, గుంటూరు రేంజ్ ఐజి జి.పాలరాజు, కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఎస్‌పి మలికా గర్గ్, ఒంగోలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ట్రైనీ ఐపిఎస్ అంకితా సురానా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో హెూమ్ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ఒంగోలులో గిరిజన యువకుడిపై దాడి, మూత్రం పోసిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా ద్వారా తెలియగానే పోలీసులు సత్వరమే స్పందించారన్నారు. దాడి చేసిన 9 మంది నిందితులలో ఆరుగురిని వెంటనే అరెస్ట్ చేశారని, ఆచూకీ తెలియని మిగతా ముగ్గురి కోసం ప్రత్యేక పోలీసు బందాలను నియమించానని ఆమె తెలిపారు. త్వరలోనే వారిని కూడా అరెస్ట్ చేస్తామని ప్రకటించారు.

ఎజెండా లేని పార్టీ జనసేన

ఎన్నికలలో ప్రజలకు ఏమి చేస్తారో చెప్పలేని పార్టీ జనసేన అని, ఆ పార్టీకి ప్రజలను పక్కదోవ పట్టించటం తప్ప ఎలాంటి ఎజెండా లేదని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత విమర్శించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో తప్ప ఎక్కడా వాలంటీర్ వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థ లేదన్నారు. వాలంటీర్లలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని, మహిళలను అక్రమ రవాణా చేస్తున్నారని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యల వెనుక పరమార్థం ఏమిటో అర్థం కావట్లేదన్నారు. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని, వారిని పక్కదారి పట్టించాలని పవన్‌కళ్యాణ్ చూస్తున్నారన్నారు.

మాట్లాడుతున్న జి.శ్రీనివాసులు

దశలవారీ ఆందోళనను జయప్రదం చేయండి

ఎపి విఆర్ఎ సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విఆర్ఏల సమస్యల పరిష్కారానికి దశల వారీ ఆందోళనను జయప్రదం చేయాలని ఎపి విఆర్ఏ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆగస్ట్ 7, 8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో విఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి యాకోబు, జిల్లా గౌరవ అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హులకు విఆర్వో, అటెండర్, వాచ్‌మెన్ ప్రమోషన్ ఇవ్వాలని, డిఏ రికవరీ నిలిపి డిఏతో కూడిన వేతనం అమలు చేయాలన్నారు. ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ పోరాటం జరుగుతుందని, ఈ పోరాటంలో విఆర్ఎలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో విఆర్ఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు పాల్గొన్నారు.

చేనేత కుటుంబాల్లో సంతోషమే లక్ష్యం

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

చేనేత కుటుంబాలలో సంతోషమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ పథకం ఐదో విడతలో భాగంగా అర్హులైన వారి బ్యాంకు ఖాతాలో నిధులను జమ చేస్తున్న సందర్భంగా శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్న కార్యక్రమానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ దినేష్ కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, రాష్ట్ర టైలర్స్ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ షేక్ సుభాస్ బీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర అధికారులతో కలిసి లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు బి. ఉదయకుమార్, అభివద్ధి అధికారి డి.వెంకటేశ్వరరావు, సహాయ అభివద్ధి అధికారి టి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిఆర్‌డిఏ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డిఆర్‌డిఏ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన జలజీవన్ గ్రామ సమైక్య సభ్యుల జనరల్ బాడీ సమావేశం జరపాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. ఈ విషయమై గ్రామ సమైక్య సభ్యులు, డ్వాక్రా గ్రూపు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి ధర్నా చేస్తున్న వారికి మద్దతుగా మాట్లాడారు. సమస్యను పరిశీలించి గ్రామ సభ్యులతో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయించాలని, అక్రమ పద్ధతులకు పాల్పడిన అధికారులు ఇద్దరినీ సస్పెండ్ చేయాలని కోరుతూ పీడీకి అర్జీ ఇచ్చారు. డిఆర్‌డిఏ పీడీ టి.రవికుమార్ స్పందిస్తూ ఆగస్టు 10వ తేదీ లోపు గ్రామంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సమైక్య సభ్యులు .. ఏ లక్ష్మి, తమ్ములూరి వెంకాయమ్మ, ఉసిరిపాటి అరుణ, వి నిర్మల మాచవరపు ప్రేమకుమారి ఎం ప్రసన్న , ఎం.నాగలక్ష్మి, టి.సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

కనిగిరి ప్రజల దాహార్తి తీర్చకపోతే..

2029 ఎన్నికలకు ఇక్కడికి రాను..

- డాక్టర్ ఉగ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలి
- కక్ష సాధింపులకు పాల్పడుతున్న వారి వివరాలు రెడ్‌బుక్‌లో రాస్తున్నా..
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-కనిగిరి

'కనిగిరి ప్రజల దాహార్తి తీర్చేలా చర్యలు చేపట్టకపోతే 2029లో జరిగే ఎన్నికలకు ఈ ప్రాంతానికి నేను రాను.. వలసల నివారణ కోసం పరిశ్రమలను తీసుకువచ్చేందుకు పాటుపడతా.. పదవులతో పని లేకుండా కనిగిరి ప్రాంతంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న గొప్ప నాయకుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించి అఖండ విజయాన్ని అందించాలి' అని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కోరారు. కనిగిరి మండలం యడవల్లి క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం కమ్మ సామాజిక వర్గ ప్రతినిధులతో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 16 నెలలు చిప్పకూడు తిన్న జగన్ చంద్రబాబును, తనను ఒక్కరోజు అయినా జైలుకు పంపాలని ఆశపడుతున్నారని, అది తీరదని అన్నారు. అన్ని సామాజిక వర్గాలతో పాటు కమ్మ సామాజిక వర్గాన్ని టార్గెట్‌చేసుకుని కక్షసాధింపులకు జగన్ పాల్పడుతూ సైకోగా వ్యవహరిస్తున్నాడన్నారు. కక్షసాధింపులకు పాల్పడుతున్న వారి వివరాలను రెడ్‌బుక్‌లో రాస్తున్నానని, తప్పక వారిలెక్క సరిచేసి గుణపాఠం చెబుతామన్నారు. కనిగిరి ప్రాంతం సస్యశ్యామలం అయ్యేలా వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసే బాధ్యతను తాను తీసుకోవటం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గంలో కూడా పేదలు ఉన్నారని, వారిని ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువగళం పాదయాత్ర యడవల్లి క్రాస్‌రోడ్డు నుంచి బయలుదేరి మార్కాపురం నియోజకవర్గంలో ప్రవేశించింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమారి చెంచిరెడ్డి, నుదురుపాటి సుబ్బయ్య పాల్గొన్నారు.

వికలాంగ అభిమానితో నారా లోకేష్

మార్కాపురంలోకి ప్రవేశించిన పాదయాత్ర

కొనకనమిట్ల: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గం ఎర్రఒబునపల్లి క్యాంప్ సైట్ నుండి 161 రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ ఈ నియోజకవర్గంలో పూర్తి చేసుకుని మార్కాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించారు. ఈసందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సరిహద్దుల్లో ఘన స్వాగతం పలికారు.

పెద్దారికట్ట గ్రామస్తుల విన్నపం

మార్కాపురం నియోజకవర్గం పెద్దారికట్ల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడంతో తాము కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురై బాధపడుతున్నామని వివరించారు. నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి అందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి, పక్కనే కూర్చొని ఉన్న లోకేష్

లోకేష్‌ను కలిసిన చిన్నారికట్ల గ్రామస్తులు

మార్కాపురం నియోజకవర్గం చిన్నారికట్ల గ్రామస్తులు తమ గ్రామంలో సమస్యలు, భూ ఆక్రమణలపై యువనేత లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.

పెద్దారికట్ల గ్రామస్తుల వినతి

మార్కాపురం నియోజకవర్గం పెద్దారికట్ల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో చాలా సంవత్సరాల నుండి త్రాగునీటి సమస్య ఉందని, తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడంతో కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని చెప్పారు. నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిఇంటికీ కుళాయి అందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

యువగళం పాదయాత్రలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కామసాని రామిరెడ్డి, పొదిలి ఛైర్మన్, పొదిలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, మూరబోయిన బాబురావు, వెంకటరామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహం, గొట్టగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, కోనంకి సాల్మన్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో నారా లోకేష్

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ అబ్దుల్ రజాక్

అల్లరి మూకలను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు కుకీ మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న అల్లరిమూకలను తక్షణమే అరెస్టు చేసి.. కఠినంగా శిక్షించాలని ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక యంపిజె కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ ప్రధానికి ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేయడానికి సమయం ఉంది గానీ.. మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, పట్టణ అధ్యక్షులు అమీర్ బాష, కార్యదర్శి పి అయ్యూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న రైతు సంఘ నాయకులు

ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, ఆగస్టు 7న విజయవాడలో జరిగే రైతుల ధర్నాను విజయవంతం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపిఐ కార్యాలయంలో రైతుల ధర్నా గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రపుశాలలో బడిబాట కార్యక్రమం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల, గంగుపల్లిలో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రెండు గ్రామాలలో చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మస్తాన్‌వలి, రమాదేవి, షార్ప్ సంస్థ పీఎం మారుతీకృష్ణ, ఏపీఎం మరియబాబు, స్పాన్సర్ మహాలక్ష్మి, ఎన్‌వో రామలక్ష్మి, సిఎఫ్‌సి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని చెరువుకిందిపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై మార్కాపురం మండలం మొద్దులపల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన కుందురు రామకృష్ణారెడ్డి, తర్లుపాడు మండలం నాగెళ్ల ముడిపి ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన వంకాయలపాటి పెదకాశయ్యను శుక్రవారం సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి దానమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ డి.పెద్దమస్తాన్, పాఠశాల చైర్మన్ మురారి, గ్రామస్తులు, కుకింగ్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

సిఎం జగన్‌ను సైకో అనటం సరికాదు

పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజాదరణ కలిగిన సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అయినటువంటి ప్రజానాయకుడ్ని సైకో అని లోకేష్ పదేపదే సంబోధించటం సరికాదని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి అన్నారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన కనిగిరి పట్టణానికి చెందిన వైఎం ప్రసాద్‌రెడ్డిని ఆయన నివాసంలో వైసీపీ నాయకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలియజేశారు. అభినందన కార్యక్రమం తరువాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వై సరితారెడ్డి, తురకపల్లి ఎంపీటీసీ శోభ, వైసీపీ నాయకులు ఎం సుధాకర్, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఉడుముల లక్ష్మీనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

ప్రసాదరెడ్డికి అభినందనలు తెలుపుతున్న వైసిపి నాయకులు

తల్లి చెంతకు తప్పిపోయిన బాలుడు

బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో భైరగిమాన్యముకు చెందిన కంచాల మాధవ, రమాదేవిల కుమారుడు కృష్ణ మూడవ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు బేల్దారి పనుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉండటంతో అమ్మమ్మ రవణమ్మ దగ్గర కృష్ణ ఉంటున్నాడు. గురువారం రాత్రి పారిపోగా స్థానిక సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, న్యాయ సేవా సహాయకులు పంతగాను వెంకటేశ్వర్లు చుట్టుపక్కల గ్రామాలలో వెతికి పిల్లాడి గురించి పలువురిని విచారించారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో బైరాగి మన్యం అంగన్‌వాడీ టీచర్ సుజాత బస్‌స్టేషన్‌లో గుర్తించి తమ తల్లిదండ్రులకు, స్థానిక సింగరాయకొండ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ వారికి సమాచారం అందించారు. అనంతరం సబ్‌ఇన్స్పెక్టర్ టి.శ్రీరామ్ సమక్షంలో పిల్లాడిని తల్లిదండ్రులకు అప్పగించారు. కార్యక్రమంలో ఎఎస్‌ఐ మహబూబ్‌బాషా, హెడ్ కానిస్టేబుల్ షాకీర్ పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్

ప్రజాశక్తి-పొదిలి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కోరారు. స్థానిక టిడిపిపార్టీ కార్యాలయంలో యువగళం పాదయాత్ర ఆహ్వాన పత్రికను భాస్కర్ ఆవిష్కరించారు. లోకేష్ యువగళంలో భాగంగా మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి సారథ్యంలో పాదయాత్రతో పాటు బహిరంగ సభ జరగనుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల టిడిపి నాయకులు కాటూరు శ్రీను, షాహిద్, మౌలాలి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న టిడిపి నాయకులు

సురక్షను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి దొంత కిరణ్‌గౌడ్ కోరారు. శుక్రవారం అంబేద్కర్ భవనంలో యర్రగొండపాలెంలోని 3, 4 సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి, ఎంపిడివో నాగేశ్వర ప్రసాద్, డిప్యూటి తహశీల్దార్ విజయ భాస్కర్, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి : మండలంలో తాళ్లూరు, చాకిరాల పంచాయతీలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, వైసీపీ నాయకులు రఫీ, మాలకొండారెడ్డి, సిద్దారెడ్డి, మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న కనిగిరి జడ్‌పిటిసి కస్తూరిరెడ్డి

25 వరకు వెబ్ ఆప్షన్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

డిగ్రీలో చేరడానికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న విద్యార్థులకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చు కొనే అవకాశం ఈ నెల 25వ తేది వరకు ఉందని యర్రగొండపాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు శుక్రవారం తెలిపారు. యర్రగొండపాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో హిస్టరీ, మ్యాథ్స్, బాటనీ, కంప్యూటర్ అప్లికేషన్స్ మేజర్ సబ్జెక్టులుగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థులను ఈ నెల 29న కళాశాలలకు కేటాయిస్తామని తెలిపారు. ఈ నెల 31 నుండి తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు.

23న మండల సమావేశం

ప్రజాశక్తి-జరుగుమల్లి

జరుగుమల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపిపి బెల్లం నిర్మల సత్యన్నారాయణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ కె.జలజాక్షి తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచులు అందరూ సకాలంలో హాజరుకావాలని అన్నారు.

లోకేష్ బస ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా పొదిలి మండలం పోతవరం గ్రామంలో బస చేసే స్థలాన్ని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో పొదిలి టిడిపి నాయకులు కాటూరి వెంకట నారాయణ బాబు, శామంతపూడి నాగేశ్వరరావు, యర్రరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌కె రసూల్, యాసిన్, ముని శ్రీనివాసులు పాల్గొన్నారు.

బరిగె బాలయ్యను పరామర్శిస్తున్న రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి

టిడిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అనారోగ్యంతో బాధపడుతున్న మండల టిడిపి నాయకులు బరిగె బాలయ్యను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్నా వీల్ చైర్‌లోనే లోకేష్ పాదయాత్రకు వచ్చిన బాలయ్యకు పార్టీ పట్ల ఉన్న శ్రద్ధను రామిరెడ్డి అభినందించారు. పార్టీ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

ఓటర్ల వెరిఫికేషన్ చేపట్టాలి

ప్రజాశక్తి-దరిశి

బూత్‌లెవల్ అధికారులు ఓటర్ల జాబితాను వెరిఫికేషన్ చేపట్టి త్వరతిగతిన పూర్తి చేయాలని డిప్యూటీ తహశీల్దార్ ఎ.రవిశంకర్, నగర పంచాయతీ కమిషనర్ వై.మహేష్ కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారులతో సమీక్షా సమావేశం ఎన్నికల డిటి దేవప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు చోరీ

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపల్లి మండలంలో తరుచూగా విద్యుత్ వైర్లు చోరీకి గురవుతున్నాయి. ట్రాన్స్‌ఫార్‌లోని రాగి తీగలను దొంగిలిస్తున్నారు. విద్యుత్ మోటార్లు కూడా దోచుకుపోతున్నారు. మే నెలలో మండలంలోని అన్నపురెడ్డిపల్లిలో ఆలూరి కొండారెడ్డి పొలం వద్ద ట్రాన్స్‌ఫారంను పగులకొట్టి అందులోని ఆయిల్ పడవేసి రాగి తీగను తీసుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన చల్లా మాలకొండయ్య పొలం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫారంను కూడా దొంగిలించారు. త్రీఫేజ్ మోటార్లు క్రిందకు దించి అందులోని రాగి వైర్లను దోచుకెళ్తున్నారు. ఇటీవల కాలంలో కోదండరామాపురంలో మూడు మోటార్లను కూడా దొంగిలించారు. పొలాల్లో పైర్లు లేక రైతులు పొలాలకు వెళ్లకపోవడంతో ఈ చోరీలు ఎక్కువయ్యాయి.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష : మోపిదేవి

ప్రజాశక్తి- చెరుకుపల్లి

సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు తెలిపారు. చెరుకుపల్లి-2 సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్య సభ్యులు మోపిదేవి, జిల్లా కలెక్టర్ రంజిత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, ఎంపిపి రత్న ప్రసాద్, జడ్పిటిసి మర్రివాడ వెంకట పావని, వైసిపి మండల కన్వీనర్ పైనం ఏడుకొండల రెడ్డి, బండారు రామారావు, చెన్ను కోటేశ్వరరావు, గ్రామ సర్పంచి దేవరకొండ వాణి, తహాశీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **సంతమాగులూరు:** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని అడవి పాలెం, పత్తేపురం గ్రామాల సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు



సర్టిఫికెట్లు అందజేస్తున్న కరణం వెంకటేష్‌బాబు

సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు సరైన ధ్రువపత్రాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపిడిఒ లక్ష్మీదేవి, తహాశీల్దారు ప్రశాంతి, మండల ప్రత్యేక అధికారి రాజేష్, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి, డి. గాలెయ్య, వెంకట్రావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, మోదేపల్లి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **వేటపాలెం** : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్ ఛార్జి కరణం వెంకటేష్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని దేశాయపేట-1,4 సచివాలయాల వద్ద జగనన్న సురక్ష

సర్టిఫికెట్లు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎంపీ మోపిదేవి

కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజాదిబోరా, తహాశీల్దారు అశోక్ వర్ధన్, ఎంపిడిఒ నేతాజీ, డిటీ మహేశ్వరి, ఎపిఎం శ్రీనివాసరావు, చల్లా జనార్ధన్ రావు, లేళ్ల శ్రీధర్, పింజల సుబ్బారావు పాల్గొన్నారు **నాగులుప్పలపాడు :** సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదాసు రాంబాబు, తహాశీల్దారు సజన్ కుమార్. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి, అంజలా కుమారి, డిఎల్‌డి ఒ ఉషారాణి, ఎంపిడిఒ జయమణి, ఇఒఆర్‌డి కుమారి, ఎఎంసి చైర్మనర్ మారెళ్ళ బంగారుబాబు, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్రకార్యదర్శి నలమలపు కష్ణారెడ్డి, రాష్ట్ర లీడ్ క్యాప్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, పోలవరపు శ్రీమన్నారాయణ, ఇనగంటి రమణారెడ్డి ,గ్రామ సర్పంచచి దేవరకొండ జయమ్మ , ఉప సర్పంచి శ్రీనివాసరావు, ఉప్పుగుండూరు సొసైటీ చైర్మన్ ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, కోయి హనుమయ్య ,కొంజేటి సురేష్ బాబు, ఎంపిటిసిలు మున్నంగి వెంకట్రావు తాటి అనురాధ , పొద పవన్ డైరెక్టర్లు చెన్నకేశవులు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. **పర్చూరు :** మండల పరిధిలోని దేవరపల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం 811 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌ను సత్కరించారు. కొల్లా వారిపాలెం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో 411 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పలతోటి లాజరు, ఉపసర్పంచి తోకల కృష్ణమోహన్, తహాశీల్దారు కె.సంధ్యశ్రీ, ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ తహాశీల్దారు ఎల్.నాగలక్ష్మి, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, జగనన్న సురక్ష కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్య, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. **బల్లికురవ రూరల్ :** జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వం సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని వేలమ్మవారిపాలెం,కూకట్లపల్లి గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యమ్రంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి,ఎంపిడిఒ కష్ణ, తహాశీల్దారు రవిబాబు, ఎఒ కుమారి,జెఎన్ఎస్ మండల ఇన్‌ఛార్జి నరేష్, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ శ్రీనువలి, ఎంపిటి మూడవత్ అంజిమ్మబాయి తదితరులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని పేదరికట్ల

సర్టిఫికెట్లు అందజేస్తున్న బాచిన కృష్ణ చైతన్య

సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోరబోయిన మురళి, సచివాలయ మండ కన్వీనర్ సూరపు వెంకటరెడ్డి, సర్పంచి చెంచయ్య, గ్రామ అధ్యక్షుడు కొండారెడ్డి, స్కూల్ చైర్మన్ కష్ణ, ప్రసాద్‌రావు, ఇఒఆర్‌డి జనార్ధన్, నాయకులు రాంబాబు, నాగిరెడ్డి, బాలచంద్రుడు, వాలంటీర్లు, గహసారధులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** మండల పరిధిలోని వెల్లటూరు, భట్టిప్రోలు-1 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. భట్టిప్రోలులో నిర్వహించిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలితకుమారి, జడ్‌టిపిసి ఉదయ్ భాస్కరి, సర్పంచులు రవి కిరణ్మయి, లక్ష్మి, ఎంపిటిసిలు ,ఎంపిడిఒ చంద్రశేఖర్, తహాశీల్దారు వెంకటేశ్వర రావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పక్కన

సుబాబుల్ కర్ర లోడ్ చేస్తే కఠిన చర్యలు

రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు

ప్రజాశక్తి - పంగులూరు.

జాతీయ రహదారి పక్కన , ఎవరైనా సుబాబుల్ కర్ర లోడ్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జాతీయ రహదారి పక్కన సుబాబుల్ కర్ర లోడ్ చేసే కూలీలకు, కాంట్రాక్టర్లకు, మేస్త్రీలకు, వే బ్రిడ్జిల కాటా యజమానులకు ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రక్కన సుబాబుల్ కర్రలోడు చేయటం వల్లప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ,జాతీయ రహదారి పక్కన సుబాబుల్ కర్ర లోడ్ చేసే పనులను ఆపాలని అన్నారు. అనువైన ప్రదేశాన్ని ఎంచుకొని అక్కడే సుబాబుల్ కర్ర లోడ్ చేసుకోవాలన్నారు. చట్టవిరుద్ధంగా జాతీయ రహదారి పక్కన సుబాబుల్ కర్ర లోడు చేస్తే సమయంలో ప్రమాదాలు జరిగితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

కూలీలకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు

పంగులూరు : పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శివ చెన్నయ్య తెలిపారు. పౌష్టికాహారంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 2,131 చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. అందులో 10 మంది మాత్రమే పౌష్టి కాహార లోపంతో ఉన్నట్లు తెలిపారు. వారిని అంగన్‌వాడీలు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైతే పిహెచ్‌సికి తీసుకొని వచ్చి డాక్టర్ పర్యవేక్షణలో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 5 నుంచి 10 సంవత్సరాల పిల్లలను మహిళా కానిస్టేబుల్ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎవరైనా పౌషికాహార లోపంతో ఉంటే వారికి ఐరన్ టాబ్లెట్ లు ఇస్తూ, పౌష్టి కాహారం అందే విధంగా తల్లిదండ్రులను తగు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ భారతి, హెల్త్ అసిస్టెంట్ అనురాధ, పిహెచ్ఎన్‌లు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇఇగా అశోక్

ప్రజాశక్తి-పర్చూరు

అభివృద్ధి పనులలో నాణ్యతా లోపం లేకుండా పర్యవేక్షణ చేస్తానని పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ ఇఇ గంజి అశోక్ తెలిపారు. అశోక్ పర్చూరు డివిజన్ ఇఇగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం అశోక్ నర్సరావుపేట, ఒంగోలు, మార్కాపురం, గుంటూరు, తెనాలి సబ్ డివిజన్‌ల పరిధిలోని ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఇంజనీరింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో యుటిఎఫ్ ఎప్పుడూ ముందు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎం. వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కర్లపాలెంలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వైవి. నారాయణ, సీనియర్ సభ్యులు ఆర్.రమేష్, యుటిఎఫ్ ప్రతినిధులు ప్రభాకర్,బాలాజీరావు, పోలీసు రావు, బాపూజీ రెడ్డి.బి శ్రీనివాసరావు, కె. సతీష్. విమలమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటి సర్వే

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

బిఎల్‌ఒలు శనివారం నుంచి ఇంటింటి సర్వే నిర్వహించి ఓటరు నమోదు, మార్పులు చేర్పులను పరిశీలించనున్నట్లు తహాశీల్దారు సీతారాయమ్మ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'నాడు-నేడు' పనులు పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని గొబ్బూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపిడిఒ నాసర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం గొబ్బురు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ రికార్డులు పరిశీలించారు. అనంతరం చట్లమిట్లలోని సచివాలయాన్ని తనిఖీ చేసి అధికారులతో మాట్లాడారు. సచివాలయం సిబ్బంది విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, ఏరువ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎపిఒ సాంబశివయ్య, ఇంజినీరు మంత్రు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బయ్య పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - రేపల్లె

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హరి ఆప్టికల్స్ అధినేత హరి బాబు తెలిపారు. సమతా శంకర నేత్ర సచివాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యం నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మందికి నిరు పేదలకు కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరం అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేసి పంపించనునట్లు తెలిపారు. ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ కుమారి, డాక్టర్ రాకేష్ పాల్గొన్నారు.

రెస్టారెంట్లల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల సూర్యలంకలో ఫుడ్ సేఫ్టీ అధికారుల శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. బీచ్‌లో ఫుడ్ కలర్స్, ఆయిల్ రెగ్యులర్ యూసేజ్‌పై ఫిర్యాదుల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి దేవరాజ్ బందం ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ ఫుడ్‌లో కలర్స్ అధికంగా వినియోగించడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తున్నట్లు తెలిపారు. ఆయిల్‌ను పదే పదే వినియోగిస్తే కేన్సర్ వ్యాధి బారీన పడే అవకాశం ఉందన్నాడు. బీచ్‌కు టూరిస్టులు అధిక సంఖ్యలో వస్తారని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు సరఫరా చేస్తే పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న వారికి నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు. పదే పదే తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి సురేష్

పార్టీలకు అతీతంగా..అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జోరు వానలోనూ గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికీ సంక్షేమం అందిస్తున్న నాయకుడు జగనన్నను మరోసారి దీవిద్దామని, రాష్ట్రాభివద్ధికి పాటుపడే జగనన్ననే తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుందామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వీరభద్రాపురం సొసైటి ప్రెసిడెంట్ దండా శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ దండా బాదర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆదిశేషు, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా, నాయకులు ముటుకూరి కోటేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సురేష్ చొరవతో

సాగర్ నీరు విడుదల

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రకాశం జిల్లాలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎస్ఎస్ ట్యాంక్‌లను నింపేందుకు ఎట్టకేలకు అధికారులు సాగర్ నీరు విడుదల చేశారు. జిల్లాలో తాగునీటి సమస్యపై ఈ నెల 17న రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. జిల్లాలో కొన్ని సీపీడబ్ల్యూఎస్ స్కీంలలో నీరు డెడ్ స్టోరేజ్‌కు పడిపోయిందని ఆయన సీఎంకు వివరించారు. సాగర్ నీరు విడుదల కాకపోతే ఇంకా మిగిలిన ఎస్ఎస్ ట్యాంక్‌ల నుండి కూడా నీరు సరఫరా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం ఈనెల 19న కష్ణా రివర్ మానేజ్‌మెంట్ బోర్డు సమావేశంలో ఈఎన్సీ ఇంజనీరింగ్ అధికారులు నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకుంటారని సీఎం హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సీఎం సూచనతో 1000 క్యూసెక్కుల నీరు సాగర్ కుడికాలువకు విడుదల చేశారు.

అదనపు మోటార్లతో నీరు నింపాలి..

తక్కువ సమయంలో ఎస్ఎస్ ట్యాంకులు నింపుకోవాల్సి ఉండటంతో అవసరమైతే అదనపు మోటర్లు ఏర్పాటు చేసుకొని పంపింగ్ చేయాలని మంత్రి సురేష్ ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎస్ఎస్ ట్యాంకులను సాగర్ నీటితో నింపడం ద్వారా దాదాపు 6 లక్షల 50 వేల మందికి ఇబ్బందులు తొలగుతాయని ఆయన చెప్పారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి, అప్రమత్తంగా ఉండి ట్యాంకులను నీటితో నింపాలని ఆయన సూచించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రెండో రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

ఒంగోలు నగరపాలక సంస్థలో పనిచేసే పారిశుధ్య, ఇంజినీరింగ్, కోవిడ్, పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ చేపట్టిన రెండవ రోజు రిలే దీక్షలు యూనియన్ వర్కింగ్ సెక్రటరీ శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగాయి కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. 25వ తేదీ లోపు సమస్యలు పరిష్కారం చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు మున్సిపల్ కార్మికులు చేస్తున్న దీక్షలకు ఒంగోలు సిపిఎం పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ కార్యదర్శి కొన్నపాటి శ్రీనివాసరావు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే గోపి రత్నకుమారి నగర నాయకులు ఆర్ శ్రీనివాసరావు, రవి, కే.బాలకృష్ణ పాల్గొన్నారు.

కనిగిరి: మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ పారిశుధ్య కార్మికులు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్‌కె ఖాదర్‌వలి, శేషయ్య, ఎలీషా, గరటయ్య, ఆనంద్, వెంకటరెడ్డి, జేమ్స్, మార్క్, ఆర్ నరసింహులు, బాలస్వామి పాల్గొన్నారు.

మార్కాపురం: మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో ఆప్కాస్ పరిధిలోని కార్మికులు రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలను సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, కోశాధికారి జి చెన్నకేశవులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి హరి, కె.సుబ్బరాయుడు, కనకయ్య, షేక్ కరిముల్లా, పి సలాంఖాన్, పి శ్రీను, అల్లూరయ్య, యూసఫ్, గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, అల్లావలి, రషీద్, శేఖర్ పాల్గొన్నారు.

చీమకుర్తి: మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పూసపాటి వెంకటరావు మాటాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అల్లడి కోటేశ్వరరావు, పాటిబండ్ల పద్మ, ఆర్ విజయ్, జడా పిచ్చయ్య, తప్పెట పిచ్చయ్య, తప్పెట నరసయ్య పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: గిద్దలూరు నగర పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు శుక్రవారం గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట రెండో రోజు దీక్ష నిర్వహించారు. దీక్షను గిద్దలూరు మండల సిఐటియు కార్యదర్శి బండా నర్సింహులు ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులు ఈనెల 27 న పని బంద్ చేయనున్నట్లు గిద్దలూరు నగర పంచాయతీ శానిటేషన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మిక నాయకులు జి నాగయ్య, ఎం మురళి, ఏసుబాబు, పాపయ్య, ఇంజనీరింగ్ కార్మిక నాయకులు మౌలాలి, మస్తాన్ రెడ్డి ,వెంకట్రావు మోషే పాల్గొన్నారు

పొదిలి: కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ కార్మికులను ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రెండవ రోజు ఎ.పి.మున్సిపల్ వర్కర్స్& ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)ఆధ్వర్యంలో పొదిలి నగర పంచాయితీ మస్టర్ పాయింట్ వద్ద రిలే నిరాహార దీక్షలు జరిగాయి. దీక్షలలో ఎ.పి.మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయీస్ ఫెడరేషన్ పొదిలి నగర పంచాయితీ అధ్యక్ష కార్యదర్శులు జి.నాగులు, డి.సుబ్బయ్య, కె.వినరసింహం, బికోటేశ్వరావు, పి.నాగేంద్రం, లీలమ్మ, ఆర్.చిన్నమ్మి, సిహెచ్.అంజమ్మ, యం.శాంతమ్మ,ఈ.ప్రభావతి, డి.పోలేరమ్మ, బి.విజయమ్మ, వై.స్వరూప పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-బాపట్ల

మణిపూర్‌లో గత రెండు నెలలుగా జరుగుతున్న హింస నేడు దేశం యావత్తు సిగ్గుతో తలదించుకునే పరిస్థితికి దిగజారిందని భారత విద్యార్థి ఫెడరేషన్ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య అన్నారు. మణిపూర్ లో జరిగిన ఘటనకు నిరసనగా శుక్రవారం బాపట్ల లో ఎస్ఎఫ్ఐ జిల్లా గరల్స్ కన్వీనర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, భాను,విద్యార్థినిలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

ఆలకూరపాడులో ఎన్ఐఏ అధికారుల కలకలం

మావోయిస్టు అగ్రనేత ఆర్కే భార్య శిరీష అరెస్టు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో ఎన్ఐఏ అధికారుల రాక మరోసారి గ్రామస్తులను ఉలికిపాటుకు గురిచేసింది. శుక్రవారం సాయంత్రం సమయంలో దాదాపు ఐదు వాహనాలలో గ్రామానికి వచ్చారు. గత ఏడాది ఇదే నెలలో 19వ తేదీన గ్రామానికి వచ్చిన అధికారుల బందం ఒక రోజంతా శిరీష ఇంటిలో సోదాలు నిర్వహించారు. అయితే ఆ సమయంలో శిరీష ఇంటిలో లేకపోవడం, తర్వాత శిరీష మీడియాతో మాట్లాడుతూ ఎన్ఐఏ అధికారులపై తీవ్రంగా విరుచుకుపడటం జరిగింది. ఈ నేపథ్యంలో మళ్లీ శుక్రవారం గ్రామానికి ఎన్ఐఏ అధికారుల రాక గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దర్యాప్తు సంస్థ అధికారులు గ్రామానికి రావడం, తమ వాహనాలను నేరుగా శిరీష ఇంటి ముందు ఆపి నిమిషాల వ్యవధిలోనే ఆమెను తమ వాహనంలో ఎక్కించి తీసుకెళ్లడం చకచకా జరిగిపోయింది. గ్రామానికి ఏవో పోలీసు వాహనాలు వచ్చాయని, ఏమి జరిగిందో కూడా తెలియని అయోమయం గ్రామస్తులలో నెలకొంది. గ్రామం నుండి శిరీషను ఎత్తుకెళ్లిన ఎన్ఐఏ అధికారులు నేరుగా టంగుటూరు పోలీస్ స్టేషన్ వద్ద తమ వాహనాలను ఆపినట్లే ఆపి వెంటనే జాతీయ రహదారిపై ఎక్కి వెళ్లిపోయారు. ఈ చర్యలతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. టంగుటూరు పోలీసులు కూడా తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు. గతంలో ఆలకూరపాడుకు అధికారులు వచ్చిన సమయంలో ఆర్కే భార్య శిరీష గ్రామంలో లేకపోవడంతో సోదాలు చేసి వెనుదిరిగి వెళ్ళిన అధికారులు ప్రస్తుతం విచారణ నిమిత్తమే శిరీషను తమ వెంట తీసుకెళ్లినట్లు గ్రామస్తులలో చర్చ నడుస్తోంది.

రాజ్యాంగాన్ని చేతుల్లోకి తీసుకుంటారా.?

ఎన్ఐఏ తీరుపై కళ్యాణ్‌రావు ఆగ్రహం

కళ్యాణ్‌రావు

'ఎన్ఐఏ అధికారులైనంత మాత్రాన రాజ్యాంగాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటారా.. ప్రజాస్వామ్యం విలువ ఏముంది.. శిరీషపై ఈ కేసులు ఉన్నాయని చెప్పాలి.. కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారు' అని విప్లవ రచయితల సంఘం నేత, ఆర్కే తోడల్లుడు జి.కళ్యాణ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఉల్లంఘించి దుర్మార్గంగా శిరీషను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.